చదువు నైపుణ్య

ఉపాధికి ఉపకరించేలా...

విద్యాసంస్థలకు వెళ్ళి చదువుకోలేని వారికోసం రూపొందించిన దూరవిద్య ఇప్పుడు తన పరిధిని బాగా విస్తృతం చేసుకుంది. అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగుతోంది. భిన్న నేపథ్యాలున్న విద్యార్థులకు ప్రయోజనం కల్పించే వైవిధ్యభరిత కోర్సులు ఈ విద్యావిధానంలో అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా ఉపాధి కల్పనకు ఉపకరించే కోర్సులు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

ఈనాడు హైదరాబాద్, గురువారం డిసెంబరు, 28, 2017 మా చిరునామా: చదువు ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, హైదరాబాద్ - 501 512

మార్కెట్ అవసరాలకు తగ్గ నైపుణ్యాలు ఉన్నవారికే ఏ రంగంలోనైనా ఉపాధికి హామీ లభిస్తుంది. అందుకే సమకాలీన ప్రపంచంలో నైపుణ్య ఆధారిత కోర్సులకు ప్రాధాన్యం! దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఇగ్నో (ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం) ఈ విషయంలో ముందంజలో ఉంది. 2018 జనవరి ప్రవేశాలకు ప్రకటన వెలువడిన సందర్భంగా ఇగ్నో, హైదరాబాద్ అందిస్తున్న నైపుణ్య కోర్సుల్లో ముఖ్యమైనవాటి గురించి తెలుసుకుందాం!

దూరవిద్యలో దగ్గరి దారులు

సర్టిఫికెట్ ఇన్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్

దీనికి ప్రత్యేక విద్యార్హతలంటూ ఏమీ లేవు. కోర్సు ఫీజు- రూ.1600. హాస్పిటళ్లలో క్లినికల్ డైటిక్స్, న్యూట్రిషన్లుగా చేయవచ్చు. వివిధ సంస్థల్లో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ మేనేజర్, ఫుడ్ ఆర్గనైజర్ వంటి ఉద్యోగాలనూ పొందవచ్చు. వీరికి శిశు సంక్షేమ కేంద్రాల్లో ఉన్నత ఉద్యోగావకాశాలు ఉంటాయి. స్వయం ఉపాధి అవకాశాలూ పెంపొందించుకోవచ్చు.

సర్టిఫికెట్ ఇన్ బిజినెస్ స్కిల్స్

10+2 లేదా తత్సమానం చదివినవారు అర్హులు. కోర్సు ఫీజు- రూ.3200. ఈ కోర్సు చేసినవారు అకౌంటెంట్ ఎగ్జిక్యూటివ్, అడ్మినిస్ట్రేటర్, బ్యాంకింగ్, కమోడిటీస్ రంగాల్లోనూ, కంప్యూటర్ ఆపరేషన్స్, కన్సల్టెంట్, క్రెడిట్ అనలిస్ట్ మొదలైన ఉద్యోగాలను పొందవచ్చు.

సర్టిఫికెట్ ఇన్ ఫంక్షనల్ ఇంగ్లిష్

10+2తోపాటు కనీసం ఆరు సంవత్సరాలపాటు అకడమిక్‌లో ఇంగ్లిష్‌ను సబ్జెక్టుగా కలిగివుండాలి. కోర్సు ఫీజు- రూ.2000. జర్నలిజం, బుక్ పబ్లిషింగ్, టీచింగ్, స్క్రిప్ట్ రైటింగ్, ట్రాన్స్‌లేషన్, బోధన, అడ్వర్టైజింగ్, రిసెర్చ్ విభాగాల్లో వీరికి ఉపాధి లభిస్తుంది.

సంప్రదాయ కోర్సులతో పాటు ఉద్యోగం, స్వయం ఉపాధి కల్పనలు ధ్యేయంగా ఇగ్నో సరికొత్త కోర్సులను అందిస్తోంది. దీనిలో భాగంగా .. దేశంలోని అనేక సంస్థలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని శిక్షణను కూడా అందిస్తోంది. ఉన్నత విద్యను పొందాలనుకునే నిరుద్యోగులు, చిరుద్యోగులు, ఉద్యోగులు, గృహిణులు, ఖైదీలు, ట్రాన్స్‌జెండర్స్.. ఇలా ఎవరైనా సరే వయసుతో సంబంధం లేకుండా ఈ కోర్సుల్లో చేరవచ్చు. ఇగ్నో తమ డిగ్రీ కోర్సులకూడా నైపుణ్యాధారిత పేపర్లను జోడిస్తోంది. వీటి ద్వారా డిగ్రీ పూర్తయ్యేనాటికి విద్యార్థి వేరే అంశంలోనూ నిపుణుడై ఉండాలనేది ఉద్దేశం. విద్యార్థులు అదనపు నైపుణ్యాలను పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రారంభించిన జాతీయ నైపుణ్యాభివృద్ధి పథకం ఆధారంగా ఇగ్నో ఈ విధానాన్ని అవలంబిస్తోంది.

ఆరునెలలు... రెండేళ్ళు

నైపుణ్య ఆధారిత కోర్సులను ఆరు నెలల వ్యవధిగల స్వల్పకాలిక కోర్సులుగా చదవొచ్చు. గరిష్ఠంగా వీటిని రెండేళ్ల వ్యవధిలో పూర్తిచేయవచ్చు.

దేశంలో ఏ మారుమూల ప్రాంతంలో నివాసముంటున్నా, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నవారికైనా ఇగ్నో విద్యనభ్యసించే అవకాశాన్ని కల్పిస్తోంది. దేశంలోని ఏ ప్రాంతంలో ప్రవేశం పొందినప్పటికీ ఇతర ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేసుకునే సౌకర్యాన్ని అందిస్తోంది. అంతేకాకుండా విద్యార్థి తనకు నచ్చిన ప్రాంతంలో పరీక్ష రాసుకునే అవకాశాన్నీ ఇగ్నో కల్పిస్తోంది.

తెలుగులోనూ: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాలు సంయుక్తంగా ప్రోగ్రామ్‌లను తెలుగులోకి అనువదించి అందిస్తున్నాయి. డిప్లొమా ఇన్ డెయిరీ టెక్నాలజీ, సర్టిఫికెట్ ఇన్ పౌల్ట్రీ ఫామింగ్, బ్యాచిలర్ ప్రిపరేటరీ ప్రోగ్రాం వీటిల్లో ఉన్నాయి. ఇవేకాకుండా మరో 5-10 ప్రోగ్రామ్‌లను తెలుగులోకి అనువదించడానికి కసరత్తు ప్రారంభించారు.

చేరేది ఎలా?

2018 జనవరి సెషన్‌లో ప్రవేశం పొందాలనుకునేవారు నుంచి ఇగ్నో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరిస్తోంది. వీటిని ఆన్‌లైన్‌లో www.ignou.ac.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు. ఇందుకు యూజర్ ఐడీని క్రియేట్ చేసుకోవాల్సి ఉంటుంది.

2018 జనవరి సెషన్ గడువు: 31.12.2017

వివరాలకు హైదరాబాద్‌లోని మాదాపూర్ ఇగ్నో కార్యాలయాన్ని లేదా http://rchyderabad.ignou.ac.in ను సంప్రదించవచ్చు.

> దూరవిద్య అనేది కేవలం డిగ్రీల కోసం కాదు; ఆ చదువు వారికి ఉపాధి అవకాశాలను కల్పించడంతోపాటుగా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకూ మార్గదర్శకంగా ఉండాలి. అందుకే నాణ్యమైన ఉన్నత విద్య ద్వారా ఉద్యోగం, స్వయం ఉపాధి అందించటమే ఇగ్నో లక్ష్యంగా పెట్టుకుంది. ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం దేశంలోనే మొదటి ప్రాంతీయ కేంద్రంగా 1989లో ఆరంభమైంది. ఇప్పటివరకూ ఈ కేంద్రం నుంచి 2.50 లక్షలమందికి ఉన్నతవిద్యను అందించాము.
>
> *- డా. ఎన్. ఫయాజ్ అహ్మద్, ఇగ్నో, ప్రాంతీయ సంచాలకులు*

సర్టిఫికెట్ ఇన్ హెచ్ఐవీ అండ్ ఫ్యామిలీ ఎడ్యుకేషన్

10+2 లేదా తత్సమానం; ఇగ్నో నుంచి బీపీపీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన మెట్రిక్యులేషన్ అర్హత ఉండాలి. కోర్సు ఫీజు- రూ.2000. వీరికి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో హెల్త్ కౌన్సెలర్, హెచ్ఐవీ కౌన్సెలర్, మెంటల్ హెల్త్ కౌన్సెలర్లుగా అవకాశాలుంటాయి.

సర్టిఫికెట్ ఇన్ టూరిజం స్టడీస్

10+2/ తత్సమానం లేదా ఇగ్నో నుంచి బీపీపీ పూర్తిచేసినవారు అర్హులు. కోర్సు ఫీజు- రూ.2000. పర్యటక రంగంలో ఆసక్తి ఉండి, దానిని కెరియర్‌గా ఎంచుకోవాలనుకునేవారికి ఇది అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ సర్టిఫికేషన్ చేసినవారికి పర్యటకం, హోటల్ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలుంటాయి. ఏర్‌లైన్స్, ట్రావెల్స్, ట్రాన్స్‌పోర్ట్ సంస్థల్లోనూ వీరికి అవకాశాలుంటాయి.

సర్టిఫికెట్ ఇన్ న్యూట్రిషన్ అండ్ చైల్డ్ కేర్

10+2 లేదా తత్సమాన కోర్సుగానీ ఇగ్నోలో బీపీపీగానీ పూర్తిచేసినవారు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సు ఫీజు- రూ.2000. శిశు సంక్షేమ కేంద్రాల్లో లేదా ప్లేస్కూల్స్, ప్రీప్రైమరీ పాఠశాలల్లో ఉద్యోగాలను పొందొచ్చు. సొంతంగానూ ప్రైమరీ, ప్లేస్కూళ్లను స్థాపించుకోవచ్చు.

సర్టిఫికెట్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

పదో తరగతి లేదా తత్సమాన ఉత్తీర్ణత లేదా ఇగ్నో నుంచి బీపీపీ లేదా మైక్రోసాఫ్ట్ నుంచి డీఎల్‌సీ పూర్తిచేసినవారు అర్హులు. కోర్సు ఫీజు- రూ.5000. ఈ పట్టా పొందినవారు ఐటీ కన్సల్టెంట్, క్లౌడ్ ఆర్కిటెక్ట్, కంప్యూటర్ ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేటర్, ఐటీ స్పెషలిస్ట్, మొబైల్ అప్లికేషన్ డెవలపర్, వెబ్ డెవలపర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మొదలైన ఉద్యోగాలకు ప్రయత్నించుకోవచ్చు.

సర్టిఫికెట్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్

దీనికి బ్యాచిలర్ డిగ్రీ చదివినవారు అర్హులు. కోర్సు ఫీజు- రూ.2000. ప్రభుత్వ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఎన్‌జీఓల్లో ఉద్యోగావకాశాలుంటాయి. ప్రభుత్వ విభాగంలో రూరల్ మేనేజర్, విలేజ్ డెవలపింగ్ ఆఫీసర్ అవకాశాలుంటాయి. సొంతంగా ఎన్‌జీవోనూ ఏర్పాటు చేసుకోవచ్చు. రూరల్ కోఆపరేటివ్, అగ్రి బిజినెస్, అగ్రి మార్కెటింగ్ రంగాల్లోనూ ఉపాధి లభిస్తుంది.

It's Bob's uncle... చాలా సులువు!

That will be Bob's uncle for me.. అని ఎవరైనా చెపితే ఆ వ్యక్తీకరణ ఏమిటో తెలియక కష్టమనిపిస్తుంది. కానీ తెలుసుకున్నామనుకోండీ.. 'చాలా తేలిక' అని అర్థమవుతుంది! అందుకే ఇంగ్లిష్‌లో కొత్త వ్యక్తీకరణలను నేర్చుకోవటాన్ని 'తేలిగ్గా తీసుకోకూడదు' మరి! అంటే tongue in the cheek attitude మంచిది కాదన్నమాట!

ENGLISH LANGUAGE SKILLS

Sankar: What on earth do you think you are doing? You are going to drag Prasad to court? (నువ్వేం చేస్తున్నానను కుంటున్నావు? ప్రసాద్‌ను కోర్టుకు ఈడుద్దామనుకుంటున్నావా?)

Vikram: Then what? He has refused to repay the huge amount he borrowed from me. If I go to court, that will be Bob's your uncle for me (లేకపోతే ఏంటి? నా దగ్గర అప్పుగా తీసుకున్న పెద్దమొత్తాన్ని ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదు. కోర్టుకు వెళితే నా డబ్బును తెచ్చుకోవడం సులభమవుతుంది).

Sankar: You are mistaken. Our courts drag on the matter for a long time. But one thing bothers me (పొరబడ్డావు. మన కోర్టులు చాలా ఆలస్యం చేస్తాయి. కానీ ఒక విషయం నాకు ఆందోళన కలిగిస్తోంది).

ఎం. సురేశన్

Vikram: What can it be? (ఏమై ఉండొచ్చు అది?)

Sankar: You have been such good friends, but why have you fallen out? (మీరిద్దరూ మంచి స్నేహితులు కదా? ఎందుకొచ్చింది మీకీ పోట్లాట?)

Vikram: He has fed me false information all the time. Like a fool I believed all that he has said (ఇంతసేపూ నాకతను తప్పుడు సమాచారం ఇచ్చాడు. వాడు చెప్పిందంతా మూర్ఖుడిలాగా నేను నమ్మాను).

Sankar: You perhaps are right. He has a tongue in the cheek attitude even about serious matters (నీ వాదన సరైనదే కావచ్చు. ముఖ్యమైన విషయాలను కూడా చాలా తేలిక చేసి మాట్లాడుతాడు).

Vikram: I regret it took me such a long time to realize it. When he signed the promissory note, he warned that I should dot the 'i's, and cross the 't's. I thought he was quite sincere about repaying the money (ఇది అర్థం చేసుకోవడానికి నాకింత కాలం పట్టిందని విచారిస్తున్నాను. తాను ఆ ప్రామిసరీ నోటు సంతకం చేసేటప్పుడు నన్ను చాలా జాగ్రత్తగా రాయమని హెచ్చరించాడు. దాంతో అతను డబ్బు తిరిగి చెల్లించే విషయంలో చాలా మనస్ఫూర్తిగా ఉంటాడని అనుకున్నాను).

Sankar: Anyway, don't go to court. It will take ages. Shall I mediate between you? (ఏదేమైనా కోర్టుకు వెళ్లకు. కేసు పరిష్కారానికి చాలా సమయం పడుతుంది. నేను మధ్యవర్తిగా ఉండనా మీ మధ్య?)

Vikram: You are welcome (సరే, లపై పట్టుంటే ఆ ఉద్యోగం పొందడం తేలిక పని).

Let us look at the expressions in detail:

1. It's Bob's uncle = It is very easy (చాలా తేలిక పని).

a) **Anand:** You have a wonderful chance of getting the job. Don't miss it. Prepare well for the interview (ఆ ఉద్యోగం పొందేందుకు నీకు అద్భుతమైన అవకాశం ఉంది. పోగొట్టుకోకు. ఇంటర్వ్యూకు సరిగా తయారవ్వు).

Prakash: Yea, I know. If I have all the answers at my finger-tips, then getting the job will be Bob's uncle for me (అవును. నాకు తెలుసు. సమాధానాలన్నీ నా వేళ్ల చివర్లో ఉంటే ఆ ఉద్యోగం పొందడం తేలిక పని).

b) **Vijay:** You are going to take the Civils exam. Prepare well. You have to work very hard (నువ్వు సివిల్స్ పరీక్షలు రాయబోతున్నావు. బాగా సిద్ధమవ్వు. నువ్వు చాలా కష్టపడాల్సి వస్తుంది).

Venkat: You are right. I know that it is not going to be Bob's uncle. I have to strain every nerve and muscle (నువ్వు చెప్పేది సరైందే. అంత తేలికైన పని కాదది. చాలా కష్టపడాలి నేను).

2. Tongue in the cheek = Not serious about something (ఏదైనా విషయాన్ని చాలా తేలికగా తీసుకోవడం).

Goutham: Whatever you say, Janani does not take it seriously (నువ్వేది చెప్పినా జనని దానిని అంత ముఖ్యమైన దానిగా తీసుకోదు).

Akshai: Yea, she always speaks with her tongue in the cheek. That is the trouble with her (అవును. తనెప్పుడూ తేలికగా తీసుకుంటుంది దేన్నైనా. అదే చిక్కు తనతో).

3. Dot the 'i's and cross the 't's = Make sure that all details are correct (ప్రతి అంశాన్నీ చాలా జాగ్రత్తగా పరీక్షించడం).

Bhavan: I have drafted the agreement to be signed by both of you (మీరిద్దరూ సంతకం చేయాల్సిన ఒప్పంద పత్రాన్ని నేను తయారు చేశాను).

Kishore: Are you sure that you have dotted all the 'i's and crossed the 't's. Mind you it is an important document (అన్ని జాగ్రత్తలూ తీసుకున్నావనే నమ్మకం ఉందా? గుర్తుంచుకో, ఇది చాలా ముఖ్యమైన పత్రం).

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

సిండికేట్ బ్యాంకు

ప్రొబేషనరీ ఆఫీసర్: 500 పోస్టులు.

కోర్సు: పీజీ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్. **అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.

ఎంపిక: రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా. **దరఖాస్తు:** ఆన్‌లైన్.

చివరితేది: 17.01.2018

వెబ్‌సైట్: www.syndicatebank.in

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

పోస్టులు: 35, డిప్యూటీ మేనేజర్, సీనియర్ ఇంజినీర్, కాంట్రాక్ట్ ఇంజినీర్.

అర్హత: బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్/ ఎంఎస్సీ/ పీహెచ్‌డీ.

ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్/ ఆన్‌లైన్.

చివరి తేది: 20.01.2018.

వెబ్‌సైట్: http://bel-india.com

న్యూ ఇండియా అస్యూరెన్స్

పోస్టు: అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (మెడికల్).

ఖాళీలు: 26.

అర్హత: ఎంబీబీఎస్/ ఎండీ ఉత్తీర్ణత.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా.

దరఖాస్తు: ఆన్‌లైన్. **చివరితేది:** 17.01.2018

వెబ్‌సైట్: www.newindia.co.in/

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం

పోస్టు: అసిస్టెంట్ ప్రొఫెసర్ (మహిళలు మాత్రమే అర్హులు).

ఖాళీలు: 05 **అర్హత:** పీజీ/ నెట్/ స్లెట్/ ఏపీసెట్/ పీహెచ్‌డీ.

ఎంపిక: నిబంధనల ప్రకారం.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.

చివరి తేది: 30.01.2018

వెబ్‌సైట్: http://spmvv.ac.in/

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పెషలిస్ట్ ఆఫీసర్ కేటగిరీలో 50 ఫారెక్స్ ఆఫీసర్స్ స్కేల్-2, 50 ఇంటిగ్రేటెడ్ ట్రెజరీ ఆఫీసర్స్ స్కేల్-2 పోస్టుల భర్తీ జరగబోతోంది. దరఖాస్తు చేసుకోవడానికి నిర్ణీత విద్యార్హతలతోపాటు, రెండేళ్ల ఉద్యోగానుభవం కూడా ఉండాలి.

ఫారిన్ ఎక్స్‌ఛేంజ్‌కు (విదేశీ మారక ద్రవ్యం) సంబంధించిన వ్యవహారాలను ఫారెక్స్ అధికారులు పర్యవేక్షిస్తారు. ఇంటిగ్రేటెడ్ ట్రెజరీ ఆఫీసర్స్ వివిధ రూపాల్లో బ్యాంకులో జమ అయిన డబ్బు బాధ్యతలను పర్యవేక్షిస్తారు. అంటే ఏమేరకు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి లాంటివి చూస్తారు.

డా. జి.ఎస్. గిరిధర్
డైరెక్టర్, RACE

ఈ రెండు పోస్టులకు రూ.45వేలకు పైగా నెలసరి వేతనం తోపాటు ఇతర అలవెన్సులు, సదుపాయాలు లభిస్తాయి. ఇతర జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్స్ మాదిరిగానే బ్యాంక్ పాలసీలను అనుసరించి పదోన్నతులు లభిస్తాయి.

ఎంపిక విధానం: ఆన్‌లైన్ రాతపరీక్ష/ గ్రూప్ డిస్కషన్ (ఒకవేళ నిర్వహిస్తే), &/ పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక ఉంటుంది. వీటిలో అన్నింటినీ లేదా ఏవో కొన్నింటిని నిర్వహించే అధికారం బ్యాంకు చేతిలో ఉంటుంది.

పరీక్ష విధానం: అవసరమైతే ఆన్‌లైన్ పద్ధతిలో రాతపరీక్ష నిర్వహిస్తారు. దీనిలో నాలుగు విభాగాలు- రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్‌లు ఉంటాయి. మొత్తం ప్రశ్నలు- 200. రీజనింగ్‌కు 25, ఆప్టిట్యూడ్‌కు 50, ఇంగ్లిష్ లాంగ్వేజ్‌కు 25, ప్రొఫెషనల్ నాలెడ్జ్‌కు 100 చొప్పున 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. రుణాత్మక మార్కులున్నాయి. ప్రతి తప్పు సమాధానానికీ 25% మార్కుల కోత ఉంటుంది. ఉత్తీర్ణులైనవారికి 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ఈ పరీక్ష బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్ పరీక్ష మాదిరిగా, అదే స్థాయిలో ఉంటుంది.

రీజనింగ్: వీటిలో కోడింగ్- డీకోడింగ్, నంబర్స్, లెటర్ సిరీస్, బ్లడ్ రిలేషన్స్, డైరెక్షన్స్, సిలాజిజమ్, సీటింగ్ అరేంజ్‌మెంట్, ఇన్‌పుట్- అవుట్‌పుట్, ఎలిజిబిలిటీ టెస్ట్, స్టేట్‌మెంట్స్- అసంప్షన్స్, కన్‌క్లూజన్స్, ఇన్‌ఫరెన్స్, కోర్సెస్ ఆఫ్ యాక్షన్ మొ॥ వాటి నుంచి ప్రశ్నలు ఉంటాయి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: ఈ విభాగంలో సింప్లిఫికేషన్స్, అప్రాక్సిమేట్ వాల్యూస్, నంబర్ సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, డేటా సఫిషియన్సీ, డేటా ఇంటర్‌ప్రెటేషన్, అరిథ్‌మెటిక్‌లోని వివిధ టాపిక్స్, పర్‌మ్యుటేషన్- కాంబినేషన్స్, ప్రాబబిలిటీల నుంచి ప్రశ్నలను ఆశించవచ్చు.

ఇంగ్లిష్: వీటిలో గ్రామర్, కాంప్రహెన్షన్, ఒకాబులరీ నుంచి ప్రశ్నలుంటాయి. పారాజంబుల్డ్, సెంటెన్స్ కంప్లిషన్, రీ-అరేంజ్‌మెంట్ ఆఫ్ సెంటెన్సెస్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, గ్రామాటికల్ ఎరర్స్, క్లోజ్ టెస్ట్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి.

ప్రొఫెషనల్ నాలెడ్జ్: అభ్యర్థులు తాము దరఖాస్తు చేసిన పోస్టుకు సంబంధించిన విద్యార్హతల సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలుంటాయి. 50 ప్రశ్నలకు 100 మార్కులు. కాబట్టి ఈ సబ్జెక్టు చాలా కీలకం. బ్యాంకింగ్, ఫైనాన్స్ వ్యవహారాలకు సంబంధించిన ప్రశ్నలూ రావచ్చు.

సన్నద్ధత

దరఖాస్తులకు చివరితేదీ: 13.01.2018. ఆన్‌లైన్ రాతపరీక్షను ఫిబ్రవరి 9న నిర్వహిస్తారు. అంటే దాదాపుగా 40 రోజుల సమయముంది. ఇప్పటికే బ్యాంకు పరీక్షలు రాస్తున్నవారు ప్రత్యేకంగా ఈ పరీక్షకు సనద్ధమవ్వాల్సిన అవసరం లేదు. కేవలం ప్రొఫెషనల్ నాలెడ్జి సబ్జెక్టుకు సన్నద్ధమైతే సరిపోతుంది. ఇతరులు మాత్రం అన్ని సబ్జెక్టులకు బాగా సన్నద్ధమవ్వాల్సి ఉంటుంది. సబ్జెక్టులన్నింటిపై అవగాహన పెంచుకొని వివిధ ప్రశ్నలు, మాదిరి ప్రశ్నపత్రాలు బాగా సాధన చేయాలి.

ప్రత్యేక కొలువులు పట్టేద్దాం!

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.